తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

శుక్రవారం 25 ఏప్రిల్ 2025

పేజీలు : 10

Follow :




భూ భారతితో

## భూ సమస్యలకు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**





**మక్తల్, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

ధరణితో సాధ్యం కాని ఎన్నో భూ సమస్యలకు కొత్త చట్టం భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా గురువారం మక్తల్ నియోజకవర్గంలోని ఉట్కూర్, నర్వ మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాన్ని గత జనవరిలో రూపొందించిన ప్రభుత్వం కేవలం మూడు నెలల్లో రూల్స్‌ను కూడా తీసుకొచ్చిందని తెలిపారు. గతంలో చట్టం తీసుకు రావడానికి 13 సంవత్సరాలు పట్టిందన్నారు. ఈ కొత్త చట్టం పై అవగాహన కల్పించేందుకు ఈ నెల 17న మక్తల్‌లోనూ రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే సాదా బైనామాల పరిష్కారానికి కూడా కొత్త చట్టంలో ప్రత్యేక ప్రొవిజన్ ఉందని, మిషన్ మోడ్‌లో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ మండలంలో వచ్చిన భూ సమస్యలను మిషన్ మోడ్ లో పరిష్కారం చూపిస్తామని, ఆయా సమస్యల పరిష్కారానికి ఎంత సమయం పడుతుందో తెలుసుకుని జూన్ 2 తర్వాత జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించి కొత్త చట్టం ప్రకారం పరిష్కారం చూపిస్తామన్నారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ భూ భారతి చట్టాన్ని తీసుకురావడానికి 10 నెలలు అహర్నిశలు సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కష్టపడ్డారని తెలిపారు. ధరణి చట్టంతో గత ప్రభుత్వం రైతులను తికమక పెట్టిందని, రైతుకు భూమికి ఉన్న బంధాన్ని తెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న భూ సమస్యలకు నేరుగా జిల్లా కలెక్టర్ వద్దకే వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తహాసిల్దార్ స్థాయిలోనే చాలా సమస్యలకి పరిష్కారం లభిస్తుందని చెప్పారు. భూ భారతి చారిత్రాత్మక చట్టమని ఆయన పేర్కొన్నారు. *మిగతా 2లో..*

పోలీస్ స్టేషన్‌లో నిర్వహణలో

## హెడ్ కానిస్టేబుల్స్‌దే కీలక పాత్ర



**జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 24 (జనం సాక్షి)**

పోలీస్ స్టేషన్‌ల నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్స్‌దే కీలక పాత్ర అనీ, అందుకు అనుగుణంగా బాధ్యతాతో విధులు నిర్వహించి ప్రజలకు మంచి సేవలు అందించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు హెడ్ కానిస్టే బుల్స్ ను ఆదేశించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్‌ల లో, వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్స్ అధికారులతో గురువారము జిల్లా ఎస్పీ గ్రీవెన్స్ హాల్ నందు సమావేశమై తగు సూచనలు చేశారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్స్ ప్రముఖ పాత్ర పోషిస్తు న్నారని, పోలీస్ వ్యవస్థలో గతంలో కంటే సాంకేతిక పరిజ్ఞా నం చాలా పెరిగిందని, పోలీస్ స్టేషన్‌లలో ఎవరెవరు ఏయే విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సెక్షన్ ఇంచార్జితో పాటు కేసుల ఇన్వెస్టిగేషన్‌లో అవగాహాన మరింత పెంచుకోవాలని అన్నారు. కోర్టు డ్యూటీ అధికారులతో రోజు వారి కోర్టు కేసుల వివరాలు, ట్రయల్స్, సమ్మాన్స్ వివరాలు తెలుసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడికి చట్ట ప్రకారం న్యాయం చెయ్యాలని, గస్తీ డ్యూటీ వారిని రాత్రి వేళల్లో నేరాలు జరగకుండా బ్రీఫింగ్ చేసి సరైనా విధంగా జరిగేలా చూడాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్ ఇంప్రూవ్ అయ్యేలా ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన హెడ్ కానిస్టేబుల్స్, వివిధ విభాగాల హెడ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



## ఈత సరదా విషాదంగా మారకూడదు

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ - తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలి : ఎస్పీ**

**వనపర్తి క్రైమ్ ఏప్రిల్ 24 జనంసాక్షి**

వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు, సరదాకోసం, ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువలకు వెళుతుంటారు ఈత సరదా విషాదం కారాదని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సెలవులు ఉన్నందున పిల్లలు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తగా ఉండాలి అన్నారు. ఈత సరదా విషాదంగా మారకూడదని సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా చిన్నారులను ఈత కొట్టడానికి పంపించడం ద్వారా ఏవైనా అనుకోని సంఘటనలు జరిగితే జరిగే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని ముఖ్యముగా తల్లి దండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు, కాలువల వద్దకు, కుంటలు వద్దకు, క్వారీ గుంతల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి



ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ వేసవికాల ంలో జిల్లాలో ఈత కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాలలో అవగాహన కల్పించే విధంగా, ఈతకు వెళ్ళినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నా మని, పోలీసుశాఖతో ప్రజలంతా సహకరించాలని ఎస్పీ కోరారు.

## ఉగ్ర దాడిని ఖండిస్తున్నాం



**డాక్టర్ ప్రేమ్ కుమార్**

**మల్దకల్ ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

అమాయక ప్రజలను చంపటం హేయమైన చర్య అని, ఉగ్ర ముకలు జరిపిన ఈ దాడి దేశాన్ని కలిచి వేసిందని, ఇది పిరికి పందల చర్య అని ఇలాంటి దాడులు ప్రజల ప్రాణలను తియ్యడం తప్ప ఉగ్రవాదులు సాధించేది ఏమి లేదని గుర్తుం చుకోవాలని సామజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. జమ్మూ కాశ్మీరు లో అమాయక టూరిస్ట్‌లపై దాడులు చేసి చంపడం ఉగ్రవాదుల చేతకాని తనం అనితగిన విధంగా ధీటుగా మన దేశం ఉగ్రవాద మూలాలను తుద ముట్టించాలనిడాక్టర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలొ అన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు




**మక్తల్, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు నిర్వహించిన సంఘటన మక్తల్ మండలంలోని మంతన్ గోడ్, కాట్రేవుపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మంతన్ గోడ్, కాట్రేవుపల్లి గ్రామ శివారులో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా పక్క సమాచారంతో మక్తల్ సీఐ రామ్ లాల్ ఆధ్వర్యంలో మక్తల్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు పేకాట శిబిరంపై ఆకస్మికంగా దాడులు నిర్వహించి 12 మంది వ్యక్తులను పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుండి 31,900/- రూపాయలను, 12 సెల్ ఫోన్‌లు, మూడు



బైక్లను, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి 12 మంది వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు.



## భూ భారతి ద్వారా పరిష్కరించుకోవచ్చు

ఈ చట్టంలోని సెక్షన్లు రైతులందరూ తెలుసుకుని తహాసిల్దార్ కార్యాలయానికి వెళ్ళి తమ సమస్యలను ఆయా సెక్షన్ల కింద చేయాలని అధికారులను అడగాలని, మన సమస్యలకు అధికారులు నెల రోజుల్లోపు పరిష్కారం చూపకపోతే నెల తరవాత ఆటోమేటిక్ గా పోర్టల్ లో సమస్య పరిస్కరించబడుతుందని తెలిపారు. రైతు జీవితం భూమితో, పాస్ బుక్ తో ముడి పడి ఉంటుందన్నారు. కానీ ధరణితో పార్ట్ బి పేరిట రైతుకు,పాస్ బుక్ మధ్య ఉన్న బంధాన్ని తెంచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్వ మండలంలో ఎన్నో కుటుంబాలలో శుభ కార్యాలు ధరణి వల్ల నిలిచిపోయాయని అసహనం వ్యక్తం చేశారు. రైతులు కొత్త చట్టం లోని సెక్షన్లపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కోరారు. నర్వ మండల కేంద్రంలోని బీసీ కాలనీకి రహదారి సౌకర్యం కల్పించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు సదస్సులో బీసీ కాలనీ మహిళలు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కాగా నర్వ మండల కేంద్రంలోని రైతు వేదికలో సదస్సు ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, అధికారులు, రైతులు పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకుల ఆత్మ శాంతి కోసం రెండు నిముషాలు మౌనం పాటించి మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయా సదస్సులలో ఊట్కూరు, నర్వ మండలాల తహాసిల్దార్లు చింత రవి, మల్లారెడ్డి, నర్వ ఎంపీడీవో శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నర్వ మండల వ్యవసాయాధికారి అఖిల, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ చట్టంపై నేడు అవగాహన సదస్సు

**చేర్యాల ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** సిద్దిపేట జిల్లా కలెక్టర్ ,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, సిద్దిపేట రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్నాబాద్ వారి ఆధ్వర్యంలో నేడు భూభారతి, నూతన రెవిన్యూ చట్టంపై అవగాహన సదస్సు చేర్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని రైతు వేదికలో మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు అందరూ తప్పక హాజరు కావాలని చేర్యాల తహశీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, చేర్యాల వ్యవసాయ అధికారి పులి భోగేశ్వర్‌లు ఓ ప్రకటనలో తెలిపారు.

# భూ భారతితోనే భూ సమస్యల శాశ్వత పరిష్కారం

**- చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేష్**



**చేర్యాల ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం రాష్ట్ర రైతుల సమస్యల పరి ష్కారమే ధ్యేయంగా ధరణి స్థానంలో భూభారతి పోర్టల్ తీసుకువచ్చి, రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ఈ యాప్ ద్వారా భూ సమస్యల పరిష్కారం ఉంటుంది. భూ భారతితో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతుల భూములకు పటిష్టమైన రక్షణ ఏర్పడుతుందని చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి రైతు భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి, భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి నూతన ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.గత ప్రభుత్వం అప్పులకుప్పగా మార్చిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కడిగా నెరవేరుస్తూ ప్రజల అవసరాల దృశ్య మరికొన్ని పథకాలను అదనంగా ప్రవేశ పెడుతూ ప్రజల మనస్సులో చెరుగని ముద్రను వేసుకుంటున్నారు. జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల ప్రాంతం అభివృద్ధి విషయంలో మునుపెన్నాడు లేని విధంగా ముందుకు వెళ్తున్నాం అన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు న్యాయం

**జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**



**మల్దకల్ ఏప్రిల్ 24 (జనంసాక్షి)**
భూమి వివాదాలను పరిష్కరించి, రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. గురువారం మల్దకల్ మండలంలోని ఒక కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొని భూభారతి చట్టంపై అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాపింగ్, వారసత్వ భూములు, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు. గతంలో భూ సమస్యల పరిష్కారానికి కోర్టులకు వెళ్లాల్సి ఉండేదని, ఈ చట్టం ద్వారా అలాంటి సమస్యలకు అప్పీల్ చేసుకుంటే కలెక్టర్ స్థాయిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందనితెలిపారు. భూ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అవగాహన సదస్సుల అనంతరం అధికారులు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. రైతులు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకొని సద్వినియోగంచేసుకోవాలన్నారు. అనంతరం పలువురి అనుమానాలు, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాస రావు,మల్దకల్ తహసీల్దార్ షాహీద బేగం, మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్,ఉప తాసిల్దార్ ఝాన్సీరాణి, పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాలకు ఘన స్వాగతం పలికిన ఆయా గ్రామాల భక్తులు

**- మంగళహారతులతో గ్రామస్తుల మహిళల స్వాగతం**
**- వేద మంత్రాలతో పండితుల పూజలు**



**శివ్వంపేట ఏప్రిల్ 24 జనంసాక్షి:**
ఇందు సనాతన ధర్మం ప్రకారం ప్రతి వ్యక్తికి ఎంతోకొంత ధార్మికత ఉండడం సర్వసాధారణమే, కానీ కొంతమంది ఆయా దేవుళ్లకు ప్రియ భక్తులుగా మారిపోయి, వారు కన్న కలలను నిజం చేసుకుంటుంటారు. అందు లో భాగంగానే మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన ప్రముఖ హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్ద గౌని శివ కుమార్ గౌడ్ తన చిన్ననాటి నుంచి సాయిబాబా ప్రియ భక్తుడిగా మారిపోయారు. గత 30 సంవత్సరాల నుంచి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆయన పని చేస్తున్నారు. నగరంలోని నాగారం సాయి దర్బార్ ప్రవచనాలకు వెళ్తూ, ఏదో ఒక రోజున తన సొంత గ్రామమైన గూడూరులో కూడా సాయిబాబా మందిరం దక్షిణామూర్తి పంచాయతన క్షేత్రాలను నిర్మించాలనే చిత్తశుద్ధితో పని చేసుకుంటూ, ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగానే సంవత్సరం న్నార క్రితం గూడూరు గ్రామంలో తన సొంత 18 గుంటల భూమి నీ దేవాలయాల నిర్మాణానికి గ్రామ పెద్దల, ప్రజల సమక్షంలో దానం ఇచ్చారు. అదే భూమిలో దేవాలయాల నిర్మాణానికి ప్రముఖ పీఠాధిపతి విశ్వంజీ విశ్వయోగి మహారాజ్ ను, ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా నాభూతో నా భవిష్యతీ అనే విధంగా దేవాలయాల నిర్మాణానికి భూమి పూజ చేసి, అంకురార్పణకు శ్రీకారం చుట్టారు. గత సంవత్సరం కాలంగా రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో సాయిబాబా, దక్షిణామూర్తి దేవతల విగ్రహాల తయారీ రూపాంతరం శిల్పుల సహకా రంతో పూర్తి దశకు వచ్చాయి. పూర్తి దశకు వచ్చి, మూలమూర్తుల పూర్తి రూపాన్ని సంతరిం చుకున్న ఈ దేవత మూర్తుల విగ్రహాలను గురువారం సాయంత్రం గూడూరు రైస్ మిల్ వద్ద యువకులు, మహిళలు, భక్తి భావనతో కేకలతో, ఉత్సాహంతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి విగ్రహాలను ఊరేగింపుగా శివంపేటలోని పురాతనమైన రామాలయం వద్దకు తీసుకువచ్చి, శివ్వంపేటలో ప్రధాన వీధుల గుండా మేళా, తాళాలతో ఊరేగింపు నిర్వహించి, అక్కడి నుంచి ఊరేగింపు గూడూరు గ్రామానికి వెళ్లి గ్రామంలో సైతం మహిళలు, మంగళహారలతో హారతులతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఊరేగింపు వేడుకల్లో హైకోర్టు న్యాయవాది శ్రీ గురుపీఠం ట్రస్టు చైర్మన్ శివకుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ప్రముఖ వేద పండితులు శాస్త్రుల వామన శర్మ, నోముల హనుమంత్, రాజ్యం భిక్షపతి, శ్రీ గుపీఠం సేవా సభ్యులు జంగం వెంకటేష్, కొంతాన్ పల్లి సత్యనారాయణ, కుమ్మరి భాస్కర్, గోనయ్య, విశ్వ శ్రీ లాచాంబర్స్ సభ్యులు నల్లపల్లి శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, భజన బృందం సభ్యులు, వేద పండితులు, గూడూరు, శివంపేట గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# సృజనాత్మక అంశాల సమాహారమే, చదువుల పండగ

**కృష్ణ, ఏప్రిల్ 24 (జనం సాక్షి):** మండలం ముడుమాల్ గ్రామం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, అధ్యక్షతన ఏర్పాటు చేసిన చదువుల పండగ- ఎఫ్ యల్ యంగ్ ఆరేటర్స్ కబ్ల్ నృత్యాల కార్యక్రమంలో 1వ తరగతి, 2వ తరగతి, 3వ తరగతి, 4వ తరగతి, 5వ తరగతి విద్యార్థులు తెలుగు, గణితం, ఇంగ్లీషు, పరిసరాల విజ్ఞానం, జనరల్ నాలెడ్జ్, ప్రాజెక్ట్ వర్క్ తదితర అంశాలలో 2024-25 విద్యాసంవత్సరంలో వారు సాధించిన సామర్థ్యాలు, ప్రతిభాపాటవాలు సందేశాత్మక నృత్యాలలో అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, మాజీ సర్పంచ్ తాయమ్మ, జిల్లా విద్యాశాఖ నుండి ఏయంఓ విద్యాసాగర్, సియంఓ రాజేంద్ర కుమార్, సెక్టోరియల్ అధికారి నాగార్జున రెడ్డి, యంఈఓ నిజాముద్దీన్, సి యహెచ్ ఎమ్ గణేశ్ సింగ్, యస్ ఐ నవీద్, పీఆర్టియూ జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, రిటైర్డ్ జీహెచ్ యం రాఘవేంద్ర రావు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొని బడి అభివృద్ధి గురించి, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల గురించి ఉపాధ్యాయుల పనితనం గురించి చక్కగా వివరించి అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ అథితులకు, ఉద్యోగులను, ఉపాధ్యాయులను, దాతలను పాఠశాల సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్, బిజెపి, బీఆర్‌యస్ పార్టీల నాయకులు, పీఆర్టియూ సంఘ నాయకులు, పాఠశాల సిబ్బంది, బృందం, గ్రామ పెద్దలు, మెగా డాన్స్ అకాడమీ సభ్యులు, వివిధ పాఠశా లల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ 3న శివాజీ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ

## విగ్రహ ప్రతిష్ఠాపన సమితి ఏర్పాటు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, (జనం సాక్షి):** హిందూ సామ్రాజ్య వ్యవస్థాపకుడు శ్రీ చత్రపతి శివాజీ విగ్రహాన్ని నారాయణ పేట పట్టణంలో ప్రతిష్టించుటకుగాను జూన్ 3న తేదీని నిర్ణయిం చారు.స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గౌరవ అధ్యక్షులుగా, హరి నారాయణ బట్టడ్ అధ్యక్షులుగా, రఘురామయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

గురువారం స్థానిక శ్రీ షిరిడి సాయి హనుమాన్ దేవాలయంలో జరిగిన సమావేశంలో మన నారాయణ పేట పట్టణానికి అవినా భావ సంబంధం కలిగినటు వంటి శ్రీ చత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రతిష్టిం చడానికి సరైన స్థలాన్ని ఎంపిక చేద్దామని స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అన్నారు. జూన్ నెల 23వ తేదీన హిందూ సామ్రాజ్యం దినోత్సవం రోజు భూమి పూజ చేయాలనే లక్ష్యంతో పట్టణంలోని ప్రముఖుల సమక్షంలో ప్రతిష్టాపన సమితిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమితిలో కోశాధికా రిగా, గూడూరు సత్యం, సలహా మండలి సభ్య లుగా జి. కురుమన్న,నాగు రావు నామాజీ, కుంభం శివకుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి,రతంగ పాండు రెడ్డి.రాజ్ కుమార్ రెడ్డి సమన్వయ కర్తలుగా డాక్టర్. డి.మదన్ మోహన్ రెడ్డి, డాక్టర్. బి.రాంబాబుసభ్యులుగా కే విజయ సాగర్ ,పోషల్ వినోద్,చిట్టెం మాధవరెడ్డి, అమ్మపల్లి చెన్నారెడ్డి, సిద్ది వెంకట రాములు, డాక్టర్ ప్రసాద్ శెట్టి ,మ్యాడమ్ ప్రభాకర్,పవన్ లాహెూటి, మనోహర్ గౌడ్ ,పళ్ళ ఆశప్ప,పళ్ళ మహేష్, గురు మేస్త్రి,దామోదర్ గౌడ్, శ్రీపాద కులకర్ణి,ఓం ప్రకాష్,నల్గొండ సంతోష్,సరాఫ్ నాగరాజ్‌లను ఎన్నుకున్నారు.

# వేసవిలో పిల్లలు అప్రమత్తం

**-ఎస్సై నవీద్**

**కృష్ణ, ఏప్రిల్ 24 (జనం సాక్షి):** విద్యార్థులకు వేసవి సెలవులు ప్రారంభం కావడంతో పిల్లలకు సెలవుల్లో ఆహ్లాదం ఉండాలి కాని విషాదం కావద్దని కృష్ణ ఎస్సై నవీద్ అన్నారు. కృష్ణ మండలం పరిధిలో మండల వేసవిలో పిల్లలు యువకులు ఈత నేర్చుకోవడానికి పక్కనే ఉన్న కృష్ణ నదిలోకి, కాలువల వద్దకు వెళుతున్నారని చిన్న నిర్లక్ష్యంతో నిండి ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్నందున తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని కృష్ణ ఎస్సై నవీద్ ఒక ప్రకటన సూచించారు. ఈత కొట్టాలన్న ఉత్సాహం ఉన్న పిల్లలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకో కుండా నీటిలోకి దిగితే ప్రమాదాల బారిన పడే ప్రమాదం ఉంటుందని అన్నారు. గ్రామంలో ఉండే పిల్లలు తమ బంధువుల వద్దకు స్వగ్రామాలకు వస్తుంటారు. వీరికి చెరువులు నీళ్లలో, ఈత కొట్టడంపై పెద్దగా అవగాహన ఉండదనీ ఈతరాని పిల్లలు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న నీటిలో మునిగే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందనీ అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను కనిపెడుతూ ఉండాలనీ ఏమాత్రం ఏమరుపాటు ఉండొద్దని అన్నారు. మైనర్లకు సరదా కోసం ద్విచక్ర వాహనాలు ఇస్తే మీ జీవితంలో కొత్త సమస్యలు కొని తెచ్చుకున్నట్లేనని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు నేరస్తులు అవుతారని హెచ్చరించారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన



**గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 24 (జనం సాక్షి)** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామీణ అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు పరిశీలించారు. గురువారం ఇటిక్యాల మండలంలోని ఇటిక్యాల, ధర్మవరంలోని చేపట్టిన పొలం బాట నిర్మాణ పనులు పరిశీలించి, గ్రామీణ ప్రాంత రైతుల రవాణా సౌకర్యాల మెరుగుదలకు తోడ్పడే ఈ రోడ్ ఫార్మేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి పనిని సమర్థవంతంగా అమలు చేయాలనీ, ఉపాధి హామీ కూలీలకు నిరంతరంగా ఉపాధి కల్పించాలనీ అధికారులకు సూచించారు. ముఖ్యంగా వేసవిలో అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో,కూలీలు ఉదయం వేళల్లోనే పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కూలీలకు వేసవి కాలం నేపథ్యంలో త్రాగునీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు కనీస వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు అజర్ మొహినుద్దీన్,ఏపీఓలు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు,పాల్గొన్నారు.

# ఇంటర్‌లో గురుకుల విద్యార్థి ప్రతిభ

## అక్షయకు 977/1000 మార్కులు

### అభినందించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 24( జనం సాక్షి)** పటాన్చెరువు మండలం ముత్తంగి లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి పూర్తిచేసి ఇటీవల విడుదలైన ఫలితాలలో 1000 మార్కులకు గాను 977 మార్కులు సాధించి అక్షయ టాపర్‌గా నిలిచింది. గురువారం కలెక్టర్ కార్యాలయంలో టాపర్ గా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని మంగలి అక్షయను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అభినందించారు. సంగారెడ్డిలో నిరుపేద కుటుంబానికి చెందిన మంగలి పద్మ శ్రీశైలం దంపతుల అక్షయ ఇంటర్ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. అక్షయను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అభినందించి స్వీట్లు తినిపించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అక్షయకు కలెక్టర్ లేదా డాక్టర్ కావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థి అక్షయ మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఫలితాలలో 977 మార్కులు రావడం సంతోషంగా ఉందన్నారు తనకు ఈ మార్కులు రావడానికి లెక్చరర్లు, ప్రిన్సిపల్ కృషి చేసినట్లు తెలిపారు. ఇంటి కి దూరంగా ఉన్న పట్టుదలతో చదువుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో డాక్టర్ కావాలని అనుకుంటున్నాట్లు ఎంబిబిఎస్ చదవడానికి ప్రభుత్వం కూడా సహకరిస్తే తప్పకుండా విజయం సాధిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, కార్యదర్శి శ్రీశైలం యువత ప్రధాన కార్యదర్శి రాము యువత అధ్యక్షుడు ఆంజనేయులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

**- మదనాపురం ఎంఈఓ షేక్ ఫరూక్ హుసేన్**

**వనపర్తి,ఏప్రిల్24 (జంసాక్షి):** నిబద్ధతతో విధులను నిర్వర్తించినప్పుడు ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని మదనాపురం ఎంఈఓ, అజ్జకొల్లు హైస్కూల్ హెడ్మాస్టర్ షేక్ ఫరూక్ హుసేన్ ఉద్బోధించారు. అజ్జకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేస్తూ జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతిపై వెళుతున్న శ్యామ్ ప్రసాద్, ధృవ కుమార్ లను సన్మానించారు. ఈ సందర్భంగా ఫరూక్ హుసేన్ మాట్లాడుతూ లెక్చరర్లుగా కాలేజీయేట్ మేనేజ్ మెంట్ లోకి అడుగిడుతున్న తమ సహాధ్యాపకులను చూసి గర్వపడుతున్నామని కొనియాడారు. అధ్యాపక వృత్తిలో కొనసాగుతున్నందున విద్యాభివృద్ధియే లక్ష్యంగా పని చేయాలని అభిలషించారు. పదోన్నతిపై వెళుతున్న ఇరువురు ఉపాధ్యాయులు పాఠశాల, విద్యార్థుల అభి వృద్ధికి కృషి చేసి పదవ తరగతి లో 100 శాతం ఫలితాలు సాధించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ గౌడ్, ఆంజనేయులు, లక్ష్మయ్య, పద్మావతి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 24 (జనం సాక్షి)** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల, నాగరాల 2వ సెంటర్, నాగసానిపల్లె, జానంపేట, శేరుపల్లె గ్రామాలలో వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాలను శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఉమ్మడి పెబ్బేరు మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటిలో టుపాట్లు జరగకుండా, ఏరోజుకు ఆరోజు పూర్తి లెక్కలు రికార్డ్‌లో పొందపర చాలని, తడిసిన ధాన్యం ను ప్రభుత్వం కచ్చితంగా కొంటుందని, రైతులు ఆందోళన చెందవద్దనివారు మాట్లాడారు. కార్యక్రమంలో ఉమ్మడి పెబ్బేరు మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి,శ్రీ రంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,శ్రీ రంగాపూర్ మండల నాయకులు శేరుపల్లె నాగరాజు సాగర్ నాగసానిపల్లె ఈశ్వరయ్య, ఏఈ ఓలు,మహిళా సంఘాల అధ్యక్షులు అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిన్నశంకరంపేట ఏప్రిల్ 24(జనం సాక్షి)** చిన్న శంకరంపేట మండలం జంగారాయి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో చింటూ అనే వ్యక్తి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి దృష్టికి తీసుకు పోగా ఆ బాదిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం పంపగా, ఇట్టి ఆర్థిక సహాయాన్ని సురేష్, సంజీవరెడ్డి, సుధాకర్, అనిల్, రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల ప్రభాకర్, బాధిత కుటుంబానికి అందించారు.





## ఎమ్మెల్యే సహకారంతో విద్యుత్ స్తంభాలు

**- సింగిల్ విండో డైరెక్టర్ - మట్ట వెంకటయ్య గౌడ్**

**వెల్దండ ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో ఏళ్ల తరబడి నుంచి ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాలు తుప్పు పట్టి స్థితిలావస్థకు చేరి పడిపోయే దశకు రావడంతో మండల కేంద్రంలోని వివిధ వార్డులో 40 విద్యుత్ స్తంభాలను కొత్తగా ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీని ఇచ్చారు. విద్యుత్ స్తంభాల మార్పిడి కోసం సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ చేసిన విజ్ఞాపన మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొత్త స్తంభాలు మంజూరు చేస్తానని హామీని ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు కొత్త స్తంభాలు మంజూరు చేయడంతో మండల కేంద్రంలో విద్యుత్ సిబ్బంది తుప్పు పట్టిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు.

## ప్రమాదవ శాత్తు చెరువులో పడి మహిళ మృతి



**బిజినపల్లి ఏప్రిల్ 24 జనం సాక్షి :** ప్రమాదవశాత్తు చెరువులో పడి వివాహిత మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని పాలెం గ్రామంలో గురువారం వెలుగులోకి వచ్చింది. స్థానికలు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన బిజినపల్లికి చెందిన గుంపాల లక్ష్మమ్మ (46) బుధవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి వస్తానని చెప్పి మళ్లీ రాలేదన్నారు. అప్పటి నుంచి కుటుంబీకులు ఆమె కోసం వెతుకుతున్నారని వెల్లడించారు. కాగా గురువారం ఆమె పాలెం పెంటోని చెరువులో మృతి చెంది శవమై కనిపించినట్లు తెలిపారు. గమనించిన చుట్టుపక్కల వారు పోలీసులకు, కుటుంబీకులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని ఆమెను లక్ష్మమ్మగా గుర్తించారని వివరించారు. మృతురాలికి భర్త వెంకటయ్య తోపాటు ముగ్గురు సంతానం ఉన్నారని పేర్కొన్నారు. పోలీసులు శవాన్ని బయటకు తీసి, పంచనామా తర్వాత భర్త వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

## వ్యక్తి అదృష్టం



**రేవల్లి, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

గోపాల్ పేట్ మండలంలోని చాకలిపల్లి గ్రామానికి చెందిన రాకాసి ధర్మారెడ్డి (60) తండ్రి ఉసిరి రెడ్డి, అను వ్యక్తి 22-4-25 సాయంత్రం 07:30 నిమిషాల సమయంలో గ్రామంలో గల రచకట్ట దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి, ఎంతసేపైనా తిరిగి రాలేదు. చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల ఇంటి దగ్గర అడిగిన ఆచూకీ లభించలేదు. కుమారుడు లోకేశ్వర్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట్ ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## పాక్‌కు త్వరలో తగిన గుణపాఠం

**- బిజెపి, మండల అధ్యక్షులు నల్లే నరసప్ప**

**కృష్ణ, ఏప్రిల్ 24 (జనం సాక్షి):**



కాశ్మీర్‌లోని, పహల్గాంలో కొంత మంది పాకిస్థాన్ ఉగ్రమూకలు అమాయకులైన 27 మంది భారతీయులను నిర్దాక్షిణ్యంగా కాల్చి వేసిన ఘటన యావత్ భారతదేశాన్ని కంట తడి పెట్టించే విదంగా చేసిందని, అందుకు పాకిస్తాన్‌కు భారత్ తగిన గుణపాఠం చెబుతుందని బిజెపి అధ్యక్షుడు నల్లే నరసప్ప అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పహెల్గాం దుర్ఘటన ఒక పిరికిపంద చర్యగా, అమానవీయ దుశ్చర్యగా ఉందని చెప్పారు. పాకిస్థాన్ ఉగ్రమూకలను, వారికి సహకరించిన మతోన్మాదులను ఎక్కడ వున్నా వెతికి పట్టుకొని ఏరి పారేయడం ఖాయమని అన్నారు. ఉగ్రవాదుల చేతితో అమరులైన భారతీయులకు నివాళు లర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.

## ఉగ్రవాద దాడిని ఖండిస్తూ .. కల్వకుర్తి బార్ అసోసియేషన్ నిరసన

**కల్వకుర్తి ఏప్రిల్ 24(జనం సాక్షి)**



కల్వకుర్తి మున్సిపల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం కోర్ట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కోర్ట్ నుండి నినాదాలు చేస్తూ రోడ్డుపై నిరసన తెలిపారు. సీనియర్ న్యాయవాదులు అమరేందర్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ పహల్గామ్‌లో 22వ తేదీన మధ్యాహ్నం 2 గంటల సమయంలో కాశ్మీర్ ప్రాంతాన్ని సందర్శించడానికి వచ్చిన అమాయకులైన 40 మంది టూరిస్టులను,పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులు మిలటరీ డ్రెస్సులు వేసుకొని వచ్చి,విచక్షణ రహితంగా మత ప్రాధికన కొంత మంది ని లక్ష్యం చేసుకుని వారిని కాల్చి చంపడం బాధాకరమైన విషయం అని అన్నారు. ఈ సంఘటనలతో మొత్తం భారత్ దేశాన్ని, మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరిని కలిచివేసిందని పార్టీలకతీతంగా ప్రతి గుండెను కలిచివేసిందని తెలిపారు. భారత్ దేశం మీద కుట్ర తో హిందూ ముస్లిం మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఈ దాడులు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మల్లేష్, ఉపాధ్యక్షులు జయంత్ కుమార్, కోశాధికారి ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీ మల్లేష్,ప్రెస్ సెక్రటరీ రాం గోపాల్, లైబ్రేరియన్ సెక్రటరీ ప్రశాంత్‌తో పాటు సీనియర్ న్యాయ వాదులు అమరేందర్,లక్ష్మీ నారాయణ, కృష్ణయ్య, వెంకట్ రమణ,వెంకటేశ్వర రావు,ఎముక జంగయ్య, వెంకట్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, జమీల్, నాగరాజు గౌడ్,వెంకటేష్,లక్ష్మణ్ రాజు, శ్రీకాంత్, శ్రీను,శివ తదితరులు పాల్గొన్నారు.

## 28న భూభారతిపై అవగాహన సదస్సు



**బిజినేపల్లి ఏప్రిల్ 24 జనం సాక్షి : :** రాష్ట్ర ప్రభుత్వం ధరణి వెబ్సైట్ స్థానంలో కొత్తగా రూపొందించిన భూభారతి చట్టంపై రైతులకు, అధికారులకు ఈనెల 28న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీరాములు తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నాయబ్ తహసీల్దార్ చిక్కుడు రవికుమార్తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండల కేంద్రంలోని వనపర్తి రోడ్డు. వైపు ఉన్న రైతు వేదికలో నిర్వహించే భూభారతి చట్టం అవగాహన సదస్సుకు ఆయా గ్రామాల్లోని రైతులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, మీసేవ ఆపరేటర్లు, మహిళా సంఘాల సభ్యులు, రేషన్ డీలర్లు హాజరు కావాలని ఆదేశించారు. భూభారతి చట్టంపై పూర్తి అవగాహన ఉంటేనే భూసమస్యలను సకాలంలో నివృత్తి చేయవచ్చన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



**బిజినేపల్లి ఏప్రిల్ 24 జనం సాక్షి:**

నారాయణపేట జిల్లాలోని బిజ్వర్ గ్రామంలో ఈనెల 25, 26, 27 తేదిల్లో మూడు రోజుల పాటు నిర్వహించే రాష్ట్రస్థాయి షూటింగ్బాల్ పోటీలకు ఎంపికైన 4 విద్యార్థులను గురువారం ఎంఈవో రఘునాథ్ శర్మ, పాఠశాల డైరెక్టర్స్ సత్తార్, వహీద్, భాను ప్రకాష్ రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ, పీఈటీ శ్రీనివాసులు అభినందించారు. మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్స్ స్కూల్ కు చెందిన సాయిధాత్రి, అక్షిత్ రెడ్డి, బన్ని, రాకేష్ అనే విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్స్ సాధించి చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఎంఈవో తెలిపారు. క్రీడలను కెరీయర్గా ఎంచుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి దేశానికి పేరు తీసుకరావాలని సూచించారు. విద్యార్థులను విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ ఉన్నవారిని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాని అభినందించారు.

## వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

**వెల్దండ, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**



డా.రంజిత్ వీరమళ్ళ MBBS MD (పీడియాట్రిక్స్) (నీలోఫర్), (చిన్నపిల్లల వైద్య నిపుణులు)

వేసవి కాలం వచ్చేసింది. వేసవి సెలవులు సరదాగా గడిపే సమయం అయినప్పటికీ, ముఖ్యంగా పిల్లలకు వడదెబ్బ ప్రమాదం కూడా ఉంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ, దేశంలో 3 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులు – అప్పుడప్పుడు చిన్న పిల్లలు కూడా – నిర్జలీకరణానికి గురయ్యే ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు, వేసవి నెలల్లో చిన్న పిల్లలను సురక్షితంగా మరియు చల్లగా ఉంచడానికి చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం పిల్లల్లో వడదెబ్బను నివారించడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి వారిని బాగా హైడ్రేట్ గా ఉంచడం. మీ పిల్లలు దాహం వేయకపోయినా, రోజంతా పుష్కలంగా నీరు త్రాగమని ప్రోత్సహించండి. "ముఖ్యంగా గత నెల నుండి డీహైడ్రేషన్ ఉన్న పిల్లల సంఖ్య పెరుగుతోంది. వారానికి 5 నుండి 6 మంది రోగులను మేము గమనిస్తున్నాము. పిల్లలు తరచుగా నీరు తీసుకోవడం నిర్లక్ష్యం చేస్తారు. ముఖ్యంగా వారు బయట ఆడుకునేటప్పుడు. పుష్కలంగా నీరు త్రాగడం మరియు ఆల్కహాలిక్ లేదా కూల్ డ్రింక్సను నివారించడం వల్ల మీరు హైడ్రేట్ గా మరియు ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. రోజులో అత్యంత వేడిగా ఉండే సమయంలో, సాధారణంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య బహిరంగ కార్యకలాపాలను షెడ్యూల్ చేయ కుండా ఉండండి. మీ పిల్లలకు కాటన్ వంటి గాలి ఆడే బట్టలతో తయారు చేసిన తేలికైన, వదులుగా ఉండే దుస్తులను ధరించండి. లేత రంగు దుస్తులు సూర్య కిరణాలను ప్రతిబింబిస్తాయి. వారిని చల్లగా ఉంచడంలో సహాయపడతాయి. వారి ముఖం కళ్ళను ఎండ నుండి రక్షించడానికి వెడల్పాటి అంచుగల టోపీ, సన్ గ్లాసెస్ ధరించడం మర్చిపోవద్దు. అత్యంత వేడిగా ఉండే సమ యంలో ఇండోర్ ప్లే లేదా ఈత కొట్టడం వంటి నీటి ఆధారిత కార్యకలాపాలను ఎంచుకోండి. ఆట సమయంలో విరామం తీసుకొని క్రమం తప్పకుండా ద్రవాలు తాగమని వారిని ప్రోత్సహించండి. పండ్లు రుచికరంగా ఉండటమే కాకుండా పిల్లలను హైడ్రేటెడ్ గా ఉంచడానికి కూడా గొప్పవి. మీ పిల్లలు పుచ్చకాయ, నారింజ వంటి నీటి సమృద్ధిగా ఉండే పండ్లను తినమని ప్రోత్సహించండి. అవి రిఫ్రెషింగ్ గా ఉండటమే కాకుండా, వేసవి అంతా మీ పిల్లలను ఆరోగ్యంగా ఉంచడానికి అవసరమైన విటమిన్లు ఖనిజాలను కూడా అందిస్తాయి.

## మాగనూర్‌లో 26న భూ భారతి సదస్సు



**మాగనూర్ ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

మాగనూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ నెల 26న భూ భారతి సదస్సు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ సీక్తా పట్నాయక్ పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులో రైతులకు ఉపయోగపడే భూ భారతి చట్టంపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. రైతులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# యాత్రికులపై ఉగ్ర దాడి హేయమైన చర్య






**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 24, (జనం సాక్షి):** జమ్ము కాశ్మీర్లోని పహల్గాం ప్రాంతంలో యాత్రికులపై మతం పేరు అడిగి మరీ కాల్చి చంపిన ఉగ్రదాడికి ఇండియన్ ఆర్మీ దెబ్బకు దెబ్బ తీర్చుకునే సమయం తప్పక వస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. జమ్ము కాశ్మీర్ లో ఉగ్రవాదుల మారణ హెూమాన్ని ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ అధ్వర్యంలో ఉగ్రదాడిలో అసువులు బాసిన అమాయక హిందువుల ఆత్మ శాంతిం చాలని గురువారం జిల్లా కేంద్రంలోని మెయిన్ చౌక్ నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు నిరసన, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా అన్నదమ్ముల్లాగా బ్రతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో మరణ హెూమం సృష్టించడం సిగ్గుచేటన్నారు. సర్జికల్ స్ట్రైక్ 3 ద్వారా ఉగ్రవాదుల భరతం పట్టే పని ఇప్పటికే ప్రారంభమైందని గుర్తు చేశారు. భారత పౌరులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అమాయక యాత్రికులను పొట్టన పెట్టుకున్న ఉగ్ర సంస్థలను మట్టు బెట్టడం ఖాయం అన్నారు. హిందూ దేశంలో ఉంటూ హిందూ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి భరతం పెడతామన్నారు. లష్కరే తోయిబా ఉగ్ర సంస్థలను ఇండియన్ ఆర్మీ మట్టు బెడుతుందని హెచ్చరించారు. కేవలం హిందూ మతం పేరుతో మారణ హెూమం సృష్టించడం ఉగ్రవాదులకు తగదన్నారు. విహెచ్ పీ, బిజెపి, ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ సభ్యులతో పాటు హిందూ వేత్తలు పాల్గొన్నారు.

### ఉగ్రవాదం పై ఉక్కుపాదం మోపాలి : సీపీఐ



**వనపర్తి టౌన్ ఏప్రిల్ 24 జనంసాక్షి**
దేశంలోఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి, సిపిఐ నేత గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. కాశ్మీర్ పహల్గామ్ వద్ద భారతీయులు పర్యాటకులు 27 మందిని ఉగ్రవాదులు కాల్చి చంపడంపై సిపిఐ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ అంబేద్కర్ చౌక్ లో ఉగ్రవాదం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఉగ్రవాదం నశించాలని, మత సామరస్యం విలసిల్లాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య అన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దేశంలో నక్సలైట్ల ను చంపించే పనిపై ఉన్న దృష్టి ఉగ్రవాదులను మట్టు పెట్టడంలో లేదన్నారు. మా దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానీయబోమ శన్నారు. పార్టీలు ఎన్ని ఉన్నా దేశం శాంతి సామరస్యం కాపాడడంలో ఏకమవుతామన్నారు. 27 మందిని బలిగొన్న ఉగ్రవాదులను వెంటనే శిక్షించాలని, ఇలాంటి ఘటనలు మళ్ళీ పురావృతం కాకుండా చూడాలన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సిపిఐ, ఎన్ యఫ్ ఐ డబ్ల్యూ, ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ నేతలు కళావతమ్మ, గోపాలకృష్ణ, ఎర్ర కుర్మయ్య, శిరీష, వెంకటమ్మ, జ్యోతి, చిన్న కుర్మయ్య, బాలరాజు రాముడు, నరేష్, వంశి, విజయ్, ప్రకాష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### పోతంశెట్టిపల్లి గ్రామ యువకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ

**కొల్చారం, ఏప్రిల్ 24 (జనం సాక్షి):** జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో హిందూ యాత్రికులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా బుధవారం రాత్రి కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ యువత ఆధ్వర్యం లో పోతంశెట్టిపల్లి కెనరా బ్యాంకు నుండి టీ-జంక్షన్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ అమానవీయ ఘటనకు సంఘీభావం తెలిపారు. భవిష్యత్తులో ఏదైనా దాడి జరపాలంటే భయపడేలా ఉగ్రమూకలను అంతమొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దాడిని దేశం అంతా ఖండిస్తుందని ప్రాణాలు కోల్పోయిన అమరులందరికి అశ్రునివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బిజెపి అధ్యక్షులు హరీష్ బిజెపి మాజీ అధ్యక్షులు దయాకర్ గౌడ్, కొమ్ముల రాజు, నర్సింలు, కన్నయ్య, దుర్గాప్రసాద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, ప్రదీప్, తిరుపతి, సత్తి, ప్రవీణ్, శ్రీనివాస్, వెంకట్, తేజ, శ్రీహరి, వెంకటేశం, సిద్దు పాల్గొన్నారు.

### ఉగ్రదాదులు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- సామాజిక సేవకులు,ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెదక్ జిల్లా జాయింట్ సెక్రటరీ సంతోష్ రావు**



కాశ్మీర్‌లో యాత్రికులపై ఉగ్ర వాదులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా మని మెదక్ జిల్లా రేగోడ్ మండల టీ. లింగంపల్లి సామాజిక సేవకులు, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెదక్ జిల్లా జాయింట్ సెక్రటరీ శాంరాయినోళ్ళ సంతోష్ రావు తెలిపారు. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### యాత్రికులపై ఉగ్రదాదుల దాడిని ఖండిస్తున్నాం

**అఖిల భారత విశ్వకర్మ మహాసభ రేగోడు మండల అధ్యక్షుడు కే నాగభూషణం చారి**



కాశ్మీర్‌లో యాత్రికులపై ఉగ్రవాదులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మెదక్ జిల్లా రేగోడ్ మండల అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షుడు కే నాగభూషణం చారి తెలిపారు. దేశంలో మతం పేరిట ఎవరు దాడి చేసిన ఉపేక్షించకూడదని కేంద్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఖండిస్తున్నాం

**- గణేష్ యూత్ సేన ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్**

**జడ్చర్ల, ఏప్రిల్ 24 (జనం సాక్షి):**



జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జడ్చర్ల, కావేరమ్మపేట గణేష్ యూత్ సేన, శ్రీ బంగారు మైసమ్మ దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు గుండు చంద్రశేఖర్ గురువారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన ఉగ్రవాదులపై కేంద్రం ఉక్కుపాదం మోపాలని, దేశ సరిహద్దులో కట్టుదిట్టమైన భద్రతను పెంచాలని, ఉగ్ర దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

**- బిజెపి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్**



**జడ్చర్ల, ఏప్రిల్ 24 (జనం సాక్షి):**
జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్యహని బిజెపి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ అన్నారు. గురువారం జడ్చర్ల అంబేద్కర్ చౌరస్తాలో పహల్గాంలో ఉగ్రముకల దాడిని నిరసిస్తూ బిజెపి యువమోర్చా పట్టణ అధ్యక్షులు పిట్టల నరేష్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మాట్లాడుతూ కశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది మృతి చెందడం బాధాకరమని, ఉగ్రవాదుల చర్యను బీజేవైఎం జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయ లేరని, పిరికి పందల్లా దొంగ చాటుగా అభం శుభం తెలియని పర్యాటకులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఉగ్రవాదులు చేసిన దాడులకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బీజేపీ పట్టణ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, మండల అధ్యక్షుడు రమేశ్ జీ, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాపోతుల శ్రీనివాసులు గౌడ్, జిల్లా నాయకులు బాల వర్ధన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బాలస్వామి, నడిమింటి శ్రీను, బుక్క నవీన్, జగదీశ్, రామకృష్ణ, మోహన్, విశ్వనాథ్, సూరజ్, మహేష్, ప్రశాంత్ రెడ్డి, శివా రెడ్డి, కన్న, రవి ముదిరాజ్, కృష్ణ, వెంకట్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## లబ్ధిదారుల స్థలాల పరిశీలన

**కృష్ణ ఏప్రిల్ 24 (జనం సాక్షి):**
మండలం కేంద్రంలో, ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన లబ్ధిదారుల స్థలాలను (ఎసిఎల్ ఆర్) అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు, నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు అర్హులైన వారిని ఎంపిక చేసిన లబ్ధిదారులకు సంబంధించిన స్థలాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## సింగల్ విండో ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు ప్రారంభం



**మల్దకల్ ఏప్రిల్ 24 (జనంసాక్షి)**
వరి రైతులకు గిట్టుబాటు ధర అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం సింగిల్ విండో ఆధ్వర్యంలో మల్దకల్ మండల్ కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు మల్దకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి అన్నారు. సన్న రకాల వరి ధాన్యంకు ప్రభుత్వ కనీస మద్దతు ధర రూ. 2320/- అదేవిధంగా 500 బోనస్ వస్తుంది దొడ్డురకం వరి ధాన్యానికి 2300/- నిర్ణయించిందని, రైతులు తమ వరి పంటను కొనుగోలు కుతెచ్చే సమయంలో పట్టాదారు పాస్ బుక్కు, బ్యాంకు పాస్ బుక్కు, ఆధార్ కార్డు, జిరాక్స్ కాపీలు వ్యవసాయ విస్తరణ అధికారి జారీ చేసిన పంట ధ్రువీకరణ పత్రం తీసుకొని రావాలని ఆయన కోరారు. వరి ధాన్యం ఆరబెట్టుకొని సెంటర్ కు రావాలని 17% లోపు తేమ ఉండాలని,తాలు, దుమ్ము లేకుండా తమ వరి పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో రాజశేఖర్,సింగల్ విండో సీఈవో కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ రజతోత్సవ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలి

**చిన్న శంకరంపేట ఏప్రిల్ 24(జనం సాక్షి)**
చలో వరంగల్ రజతోత్సవ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బి.ఆర్.ఎస్. నేతలు కోరారు. గురువారం మండలంలో బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. బి.ఆర్.ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెదక్ మాట్లాడారు. ఇలాంటి పథకాలు అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సభకు కొందరు నాయకులు పాదయాత్ర చేసుకుంటూ మరికొందరు సైకిల్ యాత్ర చేసుకుంటూ వెళుతున్నారు ఈ సభను ఆపడం ఎవరి తరం కాదు కాంగ్రెస్ పార్టీ పతనం మొదలైంది కేసీఆర్ రాబోయే రోజుల్లో విజయ్ దుందుభి మోగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరంపేటమండల తాజా మాజీ సర్పంచులు తాజా మాజీ ఎంపీటీసీలు పి.ఎ.సి.ఎస్ చైర్మన్లు మండల జిల్లా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మహనీయుల భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**మక్తల్, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**
ఈ నెల 26న నాగర్ కర్నూల్ లో జరిగే మహనీయుల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం మక్తల్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఎస్పీ నాయకులతో కలిసి ఛలో నాగర్ కర్నూల్ మహనీయుల జాతర బహిరంగ సభ కరపత్రాలు విడుదల చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆధిపత్య కుల రాజకీయ పార్టీల మాయలో బహుజన ప్రజలు మోసపోవద్దని కోరారు. బలహీన వర్గాల ప్రజల్ని బీజేపీ, కాంగ్రెస్, పార్టీలు ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేస్తున్నాయని, ఆ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పి పేదల రాజ్యాన్ని సాధించాలన్నారు. ఈ దేశ బహుజనుల తల రాతలు బీఎస్పీ తోనే మారుతాయని, బహుజన ప్రజల రాజ్యాధికార పోరాటంలో బీఎస్పీ తో కలిసి రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండారి చంద్ర శేఖర్, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి, మండల అధ్యక్షులు పరుశురాం, కృష్ణ మండల అధ్యక్షులు మల్లికార్జున్, నారాయణ పేట సోషల్ మీడియా ఇంచార్జీ అశోక్,బీఎస్పీ నియోజకవర్గ నాయకులు ఎర్ర కృష్ణ, అజయ్, వెంకటయ్య ముదిరాజ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**రేవల్లి, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**



గోపాల్ పేట్ మండలంలోని రాంనగర్ కాలనీకి చెందిన జోగు ఎల్లమ్మ భర్త రామస్వామి, వయసు 40 సంవత్సరాలు, కులం ఎస్సీ మాదిగ, వీరికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగపిల్లాడు ఉన్నారు. కుమారుడు హైదరాబాద్ లో కూలి పని చేసుకుని జీవిస్తుంటాడు. రామస్వామి తల్లి అప్పుడప్పుడు ఎల్లమ్మ తో గొడవ పడుతూ ఉండేది. రామస్వామి తల్లి తన భార్య ఎల్లమ్మతో రెండు రోజుల క్రితం గొడవ పెట్టుకోగా, దానికి బాధపడిన జోగి ఎల్లమ్మ తేదీ 23-4-2025 రోజు ఉదయం 09:00 గంటల సమయంలో తన తమ్ముడింటికి ఏదుల గ్రామానికి వెళ్లి వస్తానని చెప్పి, ఇంటి నుండి వెళ్లిపోయింది. తర్వాత రామస్వామి కూడా కూలి పనికి వెళ్ళాడు. సాయంత్రం అయినా ఇంటికి రాకపోయేసరికి చుట్టుపక్కల గ్రామాలలో, బంధువుల ఇంటిదగ్గర వెతకగా ఆచూకీ లభించలేదు. భర్త రామస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట్ ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## అభయహస్తం ద్వారా ఆర్థికసాయం

**రేవల్లి, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :**
రేవల్లి మండలం, గ్రామం కాల కిష్టమ్మ భర్త బాలయ్య, వయసు 60 సంవత్సరాలు, ఆరోగ్య కారణాలతో చనిపోయారు. విషయాన్ని వాడల పర్వతాలు రెవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉమ్మడి మండలా ఇన్చార్జ్ సత్య శిలా రెడ్డి కి విషయం చెప్పగా, ఎమ్మెల్యే మేఘారెడ్డి అభయహస్తం ద్వారా చనిపోయిన కిష్టమ్మ కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో టప్ప రాజయ్య, సుధాకర్ యాదవ్, కూర చందు, మ్యాదారమోని మల్లేష్, దాసరాజుల శ్రీనువాసులు, మ్యాదారమోని బాలయ్య, మ్యాదారమోని కృష్ణయ్య పాల్గొన్నారు.



# కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిద్దాం : సిఐటియు

**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 24 (జనంసాక్షి)**




కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిద్దాం.. సిఐటియు పెట్టుబడిదారీ వర్గానికి కార్మికులకు బానిసలుగా చేసే కార్మిక చట్టాల సవరణను యావత్ కార్మిక వర్గం వ్యతిరేకించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక సరస్వతి విద్యా మందిర్లో జరిగిన గద్వాల మండల సీఐటీయూ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన ప్రతిఘటన పోరాటాల ద్వారా కార్మిక చట్టాల అమలును కొన్ని సంవత్సరాల పాటు నిలువరించామని కానీ మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మొండిగా కక్షసాధింపుగా కార్మిక చట్టాలను అమలు చేయాలని చూస్తున్నదని విమర్శించారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను గద్వాల మండలంలోని 28 గ్రామాలకు కార్మికులు సమ్మెను తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గ్రామస్థాయిలో కర్షకులు ప్రజలను సమీకరించి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ప్రా ద.ా న్య త న ం తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ గద్వాల మండల కన్వీనర్ రాజేష్ ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, సునీత, వివోఏల సంఘం మండల అధ్యక్షుడు తిమ్మప్ప, అధ్యక్షుడు వెంకట్రామయ్య, సివిల్ సప్లైయూనియన్ నాయకులు, వసతి గృహ కార్మికులు,బజారు లారీ హమాలి యూనియన్ నాయకులు,ప్రభుత్వ పాఠశాల పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## చలో వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**

**చిన్నశంకరంపేట:ఏప్రిల్ 24(జనం సాక్షి)**
ఈనెల 27వ తేదీన వరంగల్లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలో సన్నాక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ ముఖ్య నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పట్లోరి రాజు, జిల్లా నాయకుడు లక్ష్మారెడ్డి, సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్లు కుమార్ గౌడ్, లక్ష్మణ్ ,పోచయ్య, నాయకులు శ్రీను, సుధాకర్, లాలు నాయక్ ,రమేష్ ,హేమచంద్రం, నాగరాజు, నరేష్, మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వేసవి క్రీడా శిబిరం



**మల్దకల్ ఏప్రిల్ 24(జనంసాక్షి)**
మానసికోల్లాసానికి,శరీర దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని, క్రీడా శిబిరానికి హాజరై వేసవి సెలవులను సద్వినియోగ పరచుకోవాలని మండల నోడల్ అధికారి నరేష్ అన్నారు. అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 30 రోజుల క్రీడా శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ప్రతి రోజూ ఉదయం రెండు గంటల పాటు ఫుట్ బాల్, హాకీ, హ్యాండ్ బాల్, చదరంగ క్రీడలలో శిక్షణ ఇవ్వబడుతుందని శిక్షకుడు వ్యాయామ ఉపాధ్యాయుడు ఆనంద్ కుమార్ అన్నారు.

## ఉర్కొండలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం





**ఉర్కొండ , ఏప్రిల్ 24, (జనం సాక్షి) :**
జాతీయ గ్రామపంచాయతీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఊర్కొండ మండలంలోని 16 గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, ఉపాధిహామీ పథకం ద్వారా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయనే వివరాలను గ్రామసభల యందు ఎంపీడీవో కృష్ణయ్య తెలియజేశారు. ఇప్పపహాడ్ గ్రామసభలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో పర్యటించి పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించుటకు, ఇంకుడు గుంతలు నిర్మించుటకు, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ లక్ష్మణ్, ఏపీఓ నరసింహ, పంచాయతీ కార్యదర్శి పద్మ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభకు పాదయాత్రగా యువకుడు గడ్డమీది రవి



**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 24 (జనం సాక్షి):**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం, బూరుగడ్డ గ్రామానికి చెందిన గడ్డమీది రవి గురువారం ఉదయం 5 గంటలకు పాదయాత్ర గా బయలుదేరి మధ్యాహ్నం మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు రవికి ఘన స్వాగతం పలికారు. శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే వరంగల్ ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ రజితోత్సవ భారీ బహిరంగ సభకు పాదయాత్రగా వెళ్లనున్నట్లు తెలిపాడు. కెసిఆర్ గారు మీదా ఉన్న అభిమానంతో పాదయాత్ర ప్రారంభించడం జరిగింది. కేసీఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారన్నారు.

చేసిన అభివృద్ధి కళ్ళముందే కనిపిస్తుందిన్నారు. తెలంగాణలో కెసిఆర్ గారు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణను అభివృద్ధి పరిచిన ఘనత కేసిఆర్ గారికే దక్కుతుంది.బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ సమావేశం ఇలాంటి అవకాశం మళ్ళీ రాదు అని కెసిఆర్ పైన గుండెల్లో ఉన్న అభిమానంతో పాదయాత్రగా వెళ్లి వరంగల్ రజితోత్సవ సభకు చేరనున్నానని అన్నారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూసమస్యల పరిష్కారం

### జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్

**వెల్దుర్తి ఏప్రిల్ 24 జనం సాక్షి**
భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతిని ఏర్పాటు చేసిందని ఈ పథకం రెత్తులకు చుట్టంలాంటిదనిజిల్లాకలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. గురువారం వెల్దుర్తి ల్లోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందిం చిందన్నారు. ఎంతో మంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేశారని తెలిపారు. భూపరిపాలన వ్యవస్థ అనేక దశల్లో అభివృద్ధి చెందిందని,గతంలో జరిగిన కొన్ని చట్టాలు, సర్వేలు, పాస్‌బుక్‌లు, ఆర్‌ఓఆర్ చట్టం




వంట ి చర్యలను గుర్తుచేశారు. ధరణి పోర్టల్‌లో ఉన్నలేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు. ఈచట్టాన్ని డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ జయంతి రోజున ముఖ్యమంత్రి ప్రారంభించారని, చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రా యాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గతంలో ధరణి ద్వారా మన జిల్లా టాప్ 5లో ఉండగా, భూ భారతి చట్టంతో ప్రక్రియలు త్వరగా పూర్తి అవుతాయని తెలిపారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచారని, దీనివల్ల సమస్యకు మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలో రైతులకు అర్థమయ్యేది కాదని అన్నారు. భూభారతిలో 6 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని వివరించారు. భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయో గకరమైందని, రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించుకో వాలని సూచించారు. జిల్లా గ్రంధా లయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఆర్డీవో జయ చంద్ర రెడ్డి,తాసిల్దార్ కృష్ణ అధికారులు,రైతులు, పాల్గొన్నారు.

## అన్నదానానికి మించిన దానం లేదు



**జడ్చర్ల, ఏప్రిల్ 24 (జనం సాక్షి):** అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి బాబా ఆరాధన మహోత్సవం సందర్భంగా మానవ సేవయే మాధవ సేవ అనే నినాదంతో గురువారం జడ్చర్ల శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ గంజ్‌లో నారాయణ సేవ కార్యక్రమం నిర్వహించారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధురాలు మృతి

**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 24(జనంసాక్షి)**



గద్వాల మండలం పూడూరు గ్రామంకి చెందిన 70 సంవత్సరాల బోయ రత్నమ్మ బుధవారం ఉదయం ఇంటి నుండి తిరుగుతూ గద్వాల పట్టణంలోని నది అగ్రహారం రోడ్డు నందు శ్రీనివాసులు బావిలో పడి మృతి చెందింది. మతిస్థిమితం కారణంగా ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. వృద్ధురాలకు ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## చలివేంద్రం ఏర్పాటు



**కొండాపూర్ ఏప్రిల్ 24 (జనం సాక్షి)**
కొండాపూర్ తాహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం చలివేంద్రాన్ని సిబ్బందితో కలిసి తహసిల్దార్ అశోక్ ప్రారంభించారు. వేసవి కాల నేపథ్యంలో ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. తాహసిల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వస్తున్నా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. వడ దెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తం గా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది. కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## దళారీల మాటలు విని మోసపోవద్దు

**చైర్మన్ మల్లేశం గౌడ్**

**కొల్చారం, ఏప్రిల్ 24 (జనం సాక్షి):**
దళారీల మాటలకు మోసపోయి ధాన్యాన్ని బయట వ్యక్తులకు అమ్మి మోసపోవద్దని కిష్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు. కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో ప్యాక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతుల పట్ల అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నవీన్ కుమార్, వైస్ చైర్మన్ తంగెళ్ల ప్రభాకర్, డైరెక్టర్లు శేరిపల్లి కేకులు, చిట్యాల పోచయ్య, ప్రమీల, అందుల పల్లి శ్రీరాములు, రైతులు పెద్ద గొల్ల మల్లేశం, కర్రే పోచయ్య, కాశం రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దల కిషన్, అటెండర్ కలవడ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఘన నివాళి




**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ఉగ్రదాడిలో మరణించిన హిందూ యాత్రికుల ఆత్మశాంతి చేకూరాలని బిఆర్ఎస్ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు,అఖిలపక్ష కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ఉగ్రదాడి నిరసనగా మృతుల కుటుంబాలకు ఘన నివాళులర్పించారు. సాయంత్రం కృష్ణవేణి చౌక్ నందు వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

## ఉగ్రదాడికి నిరసనగా భాజపా ఆధ్వర్యంలో ర్యాలీ

**చేర్యాల ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** జమ్మూకశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో అమాయకుల ప్రాణాలు కోల్పోవడంపై చేర్యాల బీజేపీ పార్టీ నాయకులు తీవ్ర విచారం, వేదనను వ్యక్తం చేశారు. చేర్యాల పట్టణంలో ఉగ్రదాడిలో అమరులైన వారి ఆత్మశాంతి కలగాలని, ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తులతో భారత్ మాతాకీ జై అంటూ ర్యాలీతో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు సురేష్ మాట్లాడుతూ ఎవరికీ అనుమానం రాకుండా ఆర్మీ బట్టలు ధరించి వచ్చిన ఉగ్రవాదులు మొదట పర్యాటకుల ఐడీ కార్డులు, పేరు, మతం అడిగి అతి దగ్గరి నుంచి కాల్పులు జరపడంతో



చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. అమాయకుల ప్రాణాలు బలితీసుకున్నంత మాత్రాన జాతి సమైక్యతను దెబ్బ తీయలేరనీ భాదితుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రేషన్ కార్డుకు అర్జీల పరిశీలన

**కొండాపూర్ ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామి మేరకు ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో చేపట్టి ఆర్జీలు



స్వీకరించింది. ఇందులో భాగంగా వచ్చిన దరఖా స్తులను గ్రామంలో తిరిగి పరిశీలించారు. మండల రెవెన్యూ అధికారి అశోక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, శ్రీనివాస్ అనంతసాగర్ సెక్రెటరీ సమక్షంలో కొత్త రేషన్ కార్డు అర్హులైన లబ్ధిదారుల పుర్తిస్థాయిలో పరిశీలించి ధ్రువీకరణ చేశారు.

### చేర్యాల బార్ అసోషియోషన్ ఆధ్వర్యంలో

## పహల్గామ్ అమరులకు ఘన నివాళులు

**చేర్యాల ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** చేర్యాల బార్ అసోషియోషన్ ఆద్వర్యంలో గురువారం పహల్గామ్ అమరులకు కోర్టు ఆవరణలో ఘన నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల కోర్టు జడ్జి కృష్ణ తేజ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బార్ అసోషియోషన్ ఆద్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి బైక్ ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల బార్ అసోషియోషన్ అధ్యక్షులు ఆరెళ్ళ వీరమల్లయ్య, సీనియర్, జూనియర్, న్యాయవాదులు పాల్గన్నారు.



## ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

**- చారకొండ సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్**

**చారకొండ, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేం ద్రాలో ధా న్యాన్ని విక్ర యిం చాలని సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురు వయ్య గౌడ్ అన్నా రు.



గురు వారం మండల కేం ద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద వరిధాన్యం కొనుగోలు కేందాన్ని గురువయ్యగౌడ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యానికి కనీస మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పరిధాన్యం కొనుగోలు కేద్రంలోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవో తనూజ రాజు, సింగిల్ విండో డైరెక్టర్ కొండల్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రాంగౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, సింగిల్ విండో సీఈవో వెంకటయ్య, ఏఈవో అనూష, సిబ్బంది భీమయ్య గౌడ్, నాయకులు జేసీబీ వెంకటయ్యగౌడ్, సరేందర్ రెడ్డి, పల్చ వెంకటయ్యగౌడ్, ఆరేళ్ల పర్వతాలుగౌడ్, నారోజు రవిచారి, రామకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనం

**- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్**

**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో త్వరలో అన్ని బీసీ కులాలు,విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి బీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమన్నీ నిర్వహిస్తున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోనీ వాల్మీకి భవనంలో బీసీ సంఘం సీనియర్ నాయకుడు పూడూరు అచ్చన్న గౌడ్, ఇతర కుల సంఘ నాయకులతో కలిసి మాట్లాడారు.



## కొవ్వొత్తులతో ర్యాలీ ..

మెదక్ జిల్లా రేగోడ్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద చెన్నయగారి చక్రపాణి యువకులతో కలిసి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్,మహేష్ ,బస్వరాజ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

